
లౌక్యం తెలిసినవాడిని లోకం ప్రశంసిస్తుంది. అయితే, లౌక్యమంటే యేమిటో ఆలోచిస్తే...?




# లౌక్యం లేని మనిషి

మల్లెమాల వేణుగోపాలరెడ్డి

దేవుని పేర ప్రమాణం చేశాడు డాక్టర్ రామ్మోహన్. 'అంతా నిజమే చెపుతాను, అబద్ధం చెప్పను.' రామ్మోహన్ హృదయంలో నుంచే వచ్చాయి మాటలు.

పోస్ట్ మార్టమ్ రిపోర్టు చదివాడు. టకటకా టైప్ అయిపోయింది. జడ్జి చాలా హుందాగా వింటున్నాడు.

"చూడండి డాక్టర్ మీరు పోస్టుమార్టమ్ చేసిన వ్యక్తి బాలస్వామిని మీరు బ్రతికి ఉండగా చూశారా!" పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రశ్నించాడు.

"చూశాను! ఆ వేళ హాస్పిటల్‌లో నేనే డ్యూటీలో వున్నాను." ఆనాటి దృశ్యం తెరమీద ప్రొజెక్టయిన రీలుగా నడుస్తున్నది రామ్మోహన్ కండ్లముందు.

బాలస్వామి వయస్సు అరవైకి పైబడి వుంటుంది. జుట్టూ గడ్డం నెరసిపోయాయి. ఆజానుబాహుడు. కోరమీసాలు. ఒత్తైన కనుబొమలు. ముఖమంతా వాచిపోయింది. కనురెప్పలు ఉబ్బిపోయాయి. కండ్లు మూసుకుపోయాయి. దీర్ఘ నిశ్వాసాలతో శరీరాన్ని లాక్కొనివచ్చి హాస్పిటల్ బెంచిమీద చేరవేశాడు. గానుగఎద్దు రొప్పుతున్నట్లు రొప్పుతున్నాడు. గొర్రె మూలిగినట్లు మూలుగుతున్నాడు. చేతులు మోకాళ్ళమీద వాలిపోయాయి.

రామ్మోహన్ మూలుగు విన్నాడు-నాడి చూశాడు క్షీణించిపోతూంది.

"ఏమయింది!" అడిగాడు.

చెప్పాలని ప్రయత్నించాడా వ్యక్తి. ఊపిరి అందడంలేదు గొంతులో గొరక. కఫం అడ్డుపడింది.

"కొట్టారు సార్! ముదనష్టపోళ్ళు. చావ బాదారు. వాళ్ళకు దూము తగిలిపోనూ" తిట్లు ప్రారంభించింది బాలస్వామిని సాయం పట్టుకొన్న పెద్ద ముత్తైదువ.

"అమ్మా! హాః హాః" - మూలిగాడు. పెద్ద దగ్గు వచ్చింది. నెత్తురు కక్కాడు. రెండు చేతులో తల పట్టుకున్నాడు బాలస్వామి.

స్ట్రెచర్ తెప్పించాడు రామ్మోహన్. ఆక్సిజన్ పెట్టించాడు. కోరమిన్ ఇచ్చారు. లాభం లేకపోయింది. బాలస్వామి ఊపిరి



ఏ దివ్వెలో వెలిగినా వెలుగు మంచిదే. అలాగే ఏ తోటలో పూసినా గులాబి అందమైనదే.

—సర్వేపల్లి రాధాకృష్ణ

* * *

బ్రతికున్నవాళ్ళను గురించిన నిజాల్నే మాట్లాడు. చనిపోయినవారిని గురించిన గౌరవ మర్యాదల్నే చెప్పు.

—రాబర్ట్ బ్లాండ్

* * *

అసౌఖ్యాన్ని, విషాదాన్ని ధైర్యంతో భరించే మనిషిని మించి ఈ ప్రపంచంలో శ్లాఘించ దానికి ఇంకేమీలేదు.

—సెనెకా

* * *

ఒక్క తప్పయినా చేయకుండా బ్రతికిన వాడు,తననుకున్నట్లు పెద్దజ్ఞాని మాత్రం కాడు

—రోచ్ ఫో కాల్డ్

* * *

జీవితమనే నాటకశాలలో చెడ్డవారికే మంచి స్థానం దొరుకుతుంది.

—విలియం ఇంగె

* * *

సత్యానికి తరచు గ్రహణాలు సంభవించ వచ్చునేమోగాని అది ఎన్నటికీ చెరిగిపోదు.

—టైటస్ లివియస్ లైలీ

* * *

సంతృప్త మనస్కుడు ఎన్నడూ పేదవాడు కాడు.అసంతృప్త మనస్కుడు ఎన్నడూ భాగ్య వంతుడు కాడు.

—జార్జి యిలియట్

* * *

పాపంచేసి పశ్చాత్తాపం చెందడంకన్న అసలు పాపం చేయకుండా వుండడమే గొప్ప.

—ఆంబ్రోస్

* * *

ముఖంమీద ముడతలయినా చెరిగిపోతాయేమో గాని, హృదయంమీద ముడతలు చెరపనలవి గానివి.

—డెల్యూజీ

సేకరణ :

—అయినాల కనకరత్నాచారి

తిత్తులు చివరిసారిగా పనిచేసి నిలిచి పోయ్యాయి. శరీరం చల్లబడింది. కొలిమి ఆరిపోయ్యింది. బాలస్వామి చావుకు వెంటనే ఏడ్చేందుకు ఆ పెద్ద ముత్తైదువ తప్ప ఇంకెవ్వరూ లేరక్కడ. ఆమెను కూడా ఏడవ నివ్వలేదు హాస్పిటల్ వాళ్లు.

రామ్మోహన్ రికార్డు వ్రాస్తున్నాడు. ఆమె బాలస్వామి భార్య. విషయమంతా ఆమె దగ్గరే సేకరిస్తున్నాడు సర్టిఫికేటు కోసం.

ఒకవైపు భర్త చచ్చిపడివున్నాడు. ఎన్నేళ్ళ నుంచో తనను కంటికి రెప్పలా చూసిన పెద్దమనిషి శాశ్వతంగా కండ్లు మూసేశాడు. గుండె బ్రద్దలై పోతున్న ఈ సమయంతో సర్టిఫికేటుకోసం కావల సిన వివరాలు తన నోటినుండి పలకాలంటే యిక ఏడవడానికి వ్యవధి ఏది?

తప్పలేదు. ముక్తసరిగా చెప్పింది.

పొలం తగాదా! పొలం దగ్గరే జరి గింది. ఏమి జరిగిందో తెలియదు. ఘర్షణ పడ్డారు. బాలస్వామి దాయాదులే యింత పని జేశారు. బండి కాడితో చావమోదారు. దిక్కులేకుండా పొలం దగ్గరే వదలి వచ్చే శారు. అప్పటికి చావుదప్పి కాళ్ళీడ్చు కుంటూ యిల్లు చేరాడు బాలస్వామి. భార్య గుండె బాదుకుంది. నలుగురి సాయంతో బస్సు ఎక్కించి పెద్దాసుపత్రికి చేర్చింది. బాలస్వామి భార్య బస్సులో ప్రయాణం చేసిన పదిహేనుమైళ్ళూ యమ యాతన అనుభవించాడు బాలస్వామి.

గాయాలన్నీ వ్రాసుకున్నాడు. శవాన్ని పోస్ట్‌మార్టమ్ రూమ్ లో తోశారు. ఆ రాత్రంతా అక్కడే జాగరణ చేసింది బాలస్వామి భార్య.

మరునాడు శవాన్ని పోస్ట్‌మార్టమ్‌చేశాడు డాక్టర్ రామ్మోహన్. పక్కటెముకలంతా నుగ్గు నుగ్గు అయ్యాయి. ఎడమవైపు ఊపిరితిత్తి పగిలింది.

సర్టిఫికేటు యిచ్చేశాడు రామ్మోహన్. రీలు తెగిపోయింది.

ఇప్పటిదాకా రన్నింగ్ కామెంటరీ యిచ్చాడు రామ్మోహన్ కోర్టులో.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఒక బండి కాడి చూపించి అడిగాడు.

"ఈ కాడితో కొట్టినట్లయితే మీరు సర్టి ఫికేట్లో వ్రాసిన గాయాలన్నీ తగలడానికి ఆస్కారముందంటారా డాక్టర్?"

"ఓ యస్."-నిస్సందేహంగా చెప్పాడు రామ్మోహన్. క్రాస్ ఎగ్జామినేషన్ మొద లెట్టాడు లాయర్ విశ్వనాథం.

"డాక్టర్! సాక్ష్యాలను బట్టి బాలస్వా మిని ఉదయం తొమ్మిది గంటలకు కొట్టి నట్టు తేలింది. వాడు చచ్చిపోయింది

## బాల గోపాలం



'ట్వింకిల్....ట్వింకిల్ లిటిల్‌స్టార్! హౌ ఐ వండర్ వాట్ యూ ఆర్!'

ఫొటో : సత్యారావు, హైదరాబాద్

---

సాయంత్రం ఆరు గంటలకు.ఆ విషయం మీరు సర్టిఫికేటులో వ్రాశారు! నిజమేనా?"

"నిజమే!" చెప్పాడు డాక్టర్.

"ఊపిరితిత్తులు పెద్దగా గాయపడి పగిలి నందువల్ల బాలస్వామి చచ్చిపోయా డన్నారు.... అదీ నిజమేనా" బాక్స దగ్గ రికి వచ్చి వేలు చూపిస్తూ గ్రుచ్చినట్లడి గాడు లాయర్.

"అక్షరాలా నిజం!" డాక్టర్ గట్టిగా చెప్పాడు.

"ఊపిరితిత్తులు పగిలిన తరువాతకూడా ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం ఆరు గంటలదాకా బ్రతికి ఉన్నాడంటే ఆశ్చర్యంగాలేదూ! పైగా పదిహేనుమైళ్ళు బస్సులో ప్రయాణం చేశాడుకూడాను." వ్యంగ్యంగా పరిహ సించాడు లాయర్.

"తప్పకుండా! కుడివైపు ఊపిరితిత్తి పనిచేస్తూనే ఉండిందిగా! వెంటనే చావ నక్కర్లేదు." ఆవేశంతో అన్నాడు రామ్మోహన్.

"కాదు! నిందితులు ఈ కాడితో కొట్ట లేదు. జరిగిన విషయం యిది. ప్రొద్దున పొలందగ్గర ఏదో ఘర్షణ వచ్చింది. చంపుతామని బెదిరించారు బాలస్వామిని. బాలస్వామి పోలీసు రిపోర్టు యిద్దామని పట్నం ప్రయాణంకట్టాడు. రెండెడ్ల బండి పట్నం పోతుంటే యెక్కాడు. దారిలో ఆక్సిడెంటు అయింది. బాలస్వామికి దెబ్బలు తగిలాయి. బస్సులో పట్నం వచ్చాడు. పెద్దాసుపత్రికి వచ్చి చచ్చాడు. దెబ్బలు తగిలిన అరగంటలోగానే చచ్చి పోయాడు" గుక్క తిప్పుకోకుండా వాగే శాడు లాయర్.

"నో! నో! అలా జరగడానికివీల్లేదు. ఈ గాయాలు స్పష్టంగా బండి కాడితో

కొట్టినవే" అరిచాడు డాక్టర్. కోర్టు సభ్యత మరచిపోయాడు రామ్మోహన్.

"మీరు బాలస్వామి మరణ వాఙ్మూలము రికార్డు చేయించారా? ఎవరు చెప్పారు మీకీ వివరాలు" ప్రశ్నించాడు డిఫెన్సు లాయర్.

"లేదు! ఆయన భార్య చెప్పింది వ్రాసుకున్నాను." రామ్మోహన్ చెప్పాడు.

"దట్స్ ఆల్ యువర్ ఆనర్" విశ్వనాథం కూర్చున్నాడు

"ఇక మీరు వెళ్ళవచ్చు" కోర్టు ఆర్డరిచ్చింది డాక్టరుకు.

బాక్స్ దిగాడు రామ్మోహన్ .... కోర్టు ఆవరణలోకి వచ్చాడు. "నమస్కారం! డాక్టరుగారూ!" పంచ ఎగబట్టి అన్నాడొక వ్యక్తి.

"డాక్టరుగారు చాలా నిజాయితీ మనిషి. చివరికి తనమాటే నెగ్గించుకొన్నారు." కొసిదగ్గు దగ్గాడింకొక వ్యక్తి. తల వంచుకొని గబగబా నడిచి కోర్టుగేటు దాటాడు డాక్టర్.

"ఆం! నిజాయితీ కాదు. నిష్ఠా కాదు. బ్రతకడం చేత కానివాడు". "లౌక్యం లేని మనిషి." వెనక నుంచి వినిపించాయి. మాటలు.

* * *

సరిగ్గా వారం రోజుల క్రితం. బాలస్వామి గ్రామం పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు. సమితి ప్రెసిడెంటూ, రిటైర్డు సబ్ జడ్జి వచ్చారు డాక్టర్ రామ్మోహన్ దగ్గరికి. హాల్లో కుర్చీలలో సుఖాసీనులయ్యారు.

"డాకరుగారూ! మీ నుంచి మాకొక సహాయం కావాలి! తప్పక ఆదుకుంటారని వచ్చాం" పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు అన్నాడు.

"లాయర్ విశ్వనాథంగారు మిమ్మల్ని కలిసి రమ్మన్నారు. మీరు మాటమాత్రం సహాయంచేస్తే మా కేసు నెగ్గుతుంది" సమితి ప్రెసిడెంటు విన్నపం.

"మీ కష్టం వృధా చెయ్యరు. వాళ్ళ శక్తికొద్దీ ఇచ్చుకుంటారు." రిటైర్డు సబ్ జడ్జి అన్నాడు.

"ఇంతకూ విషయం చెప్పారు కారు" మర్యాదగా అన్నాడు డాక్టర్.

"అదే! ఆ బాలస్వామి కేసు. సబ్బవరం మర్డరు కేసు" ప్రెసిడెంటు అన్నాడు.

"నువ్వూరుకోవయ్యా! మర్డరు కేసంటావేమిటి?....యాక్సిడెంటు.... అదే డాక్టరుగారూ మీరు పోస్టు మార్టమ్ చేసిన కేసు...' అన్నాడు సబ్ జడ్జి.

"సర్టిఫికేటు యిచ్చారుసరే! కక్షదారులు మాకు కావలసినవాళ్ళు .... ఏదో జరిగిపోయింది....ఎలాగైనా శిక్ష తప్పించాలి" సమితి ప్రెసిడెంటు.

"శిక్ష నేనెలా తప్పించగలను! నేను పోస్ట్‌మార్టమ్ రిపోర్టు మాత్రం యివ్వగలను. ఇచ్చాను. కోర్టులో అదే చెప్తాను.... తీర్పు చెప్పేది జడ్జిగదా!" రామ్మోహన్ అన్నాడు.

"సాక్ష్యాన్నిబట్టి తీర్పు వుంటుంది. మీరు సహాయం చేస్తానంటే ఎలా చెయ్యాలో చెప్పుతాము." సబ్ జడ్జికి కీలకాలు తెలుసు కాబట్టే అన్నాడు.

"ప్రస్తుతానికి ఈ వెయ్యి వుంచండి" నోట్లకట్ట టేబుల్ మీద పెట్టాడు ప్రెసిడెంటు.

రామ్మోహన్‌కు చిరాకెత్తింది.

"డబ్బు తీయండి ముందు.... నేను డబ్బుకు అమ్ముడుపొయ్యే మనిషిని కాదు.. చెప్పండి. నిజంగా నేనేమైనా సహాయం చెయ్యగలనేమో ఆలోచిస్తాను...." మాటలు అప్పటికీ తూచి వాడాడు డాక్టరు.

"బాలస్వామిని నిజంగానే బండి కాడితో కొట్టారు. కొటింది ఉదయం తొమ్మిది గంటలకు. వాడు చచ్చింది సాయంత్రం ఆరు గంటలకు. ఊపిరితిత్తులు బాగా దెబ్బ తిన్నందువల్ల చచ్చాడని మీరు రిపోర్టులు ఇచ్చారట. ఊపిరితిత్తులకు అంత తీవ్రంగా గాయాలు తగిలితే షుమారు అరగంటా గంటకంటె యెక్కువ బ్రతకడనీ. కాబటి చావుకు గంటక్రితం ముందే దెబ్బలు తగిలి వుండాలనీ మీరు చెప్పితే చాలు.... ఆ-ఆ తర్వాత కేసు లాయరు విశ్వనాథంగారు మా కనుకూలంగా నడిపిస్తారు...." సబ్ జడ్జి అన్నాడు.

"ఈ మాటలు లాయరుగారే మీతో చెప్పమన్నారు." సమితి ప్రెసిడెంట్ అన్నాడు.

"ఇది అన్యాయం! బాలస్వామి యమయాతన అనుభవించి నా కళ్ళముందే కన్నుమూశాడు. దిక్కులేని చావు చచ్చాడు. అబద్ధం చెప్పి నేను ఆయన కన్యాయం చెయ్యలేను." ఆవేశంగా అన్నాడు రామ్మోహన్.

మండు వేసవిలో సాహితి జల్లులు...

| | | |
|---|---|---|
| శిశిర వీడ్కోలు | పోలంపల్లి శాంతాదేవి | 9.00 |
| నౌకాగమనం | " | 10.00 |
| రాగదీపిక | శీలంశెట్టి రమాదేవి | 11.00 |
| తార | " | 11.00 |
| ప్రేమపాశం | ప్రమీలా జనార్ధన్ | 9.00 |
| తొలగిన తెరలు | | 12.50 |
| అగ్నిపరీక్ష | పెద్దిరాజు విమల | 9.00 |

పుస్తకం ధరలో 1 రూపాయి తగ్గించి M.O. చేయండి.
8 రూపాయికి V.P.లో పంపగలం,

నవసాహితి బుక్ హౌస్, ఏలూరు రోడ్
విజయవాడ-2

ఆంధ్రపాఠకలోకాన్ని
హాస్యరసంలో ముంచెత్తేందుకు మీ అభిమాన
హాస్యరచయిత యర్రంశెట్టి శాయి.
ప్రముఖ కార్టూనిస్టు చంద్ర కలిసి
వెలువరించిన
నవ్వా-నవ్వించు
చదవండి!-చదివించండి!
ఇందులో 300 లకు పైగా జోకులు+
50 కార్టూన్లూ ఉన్నాయి!
వెల: 9 రూ.లు మాత్రమే!

"న్యాయాన్యాయాలను గురించి మేము మాట్లాడడానికి రాలేదు. మాకు పరువు ప్రతిష్ఠలకు సంబంధించిన విషయ మిది. మా పార్టీకి చెందిన వాడికి శిక్ష పడ కూడదు.... అందుకే మిమ్మల్ని అర్ధిస్తు న్నాము" సమితి ప్రెసిడెంటు అన్నాడు.

"సరే న్యాయ విచారణ చేద్దాం.... డాక్టరుగారూ ....నిజం చెప్పి బాలస్వామిని బ్రతికించగలరా? ఒక చిన్న అబద్ధం చెప్పి ఇంకొకవ్యక్తికి మరణశిక్ష తప్పించ గలరు.... ఏమంటారు ....ఏది న్యాయమో ఆలోచించండి" న్యాయమేకాదు న్యాయా నికి నిర్వచనంకూడా చెప్పాడా సబ్ జడ్జి.

"నా కవన్నీ తెలియవు. తెలిసికూడా ఆ చచ్చినవాడికి అన్యాయం చేయలేను. నేను తప్ప వాడికి న్యాయంవైపు సాక్ష్యం చెప్పగల వారెవరూ లేరు.... నేను మన స్సును శిక్షించుకోలేను .... అంతకంటే చిత్రవధ యింకొకటి లేదు. మీరు వెళ్ళ వచ్చు" నిష్కర్షగా చెప్పాడు డాక్టరు.

"డాక్టరుగారూ ఆవేశపడకండి.... మీకు అనుభవం తక్కువ.మీ సాక్ష్యమే తీర్పు అనుకోకండి" బెదిరింపుగా అన్నాడు సమితి ప్రెసిడెంటు.

లోపలికి వెళ్ళిపోయ్యాడు డాక్టరు. పంచెలు సర్దుకొని ముగ్గురూ వెళ్ళి పోయారు.

ఈ ముగ్గురే కోర్టు విచారణ రోజు కనిపించి ఎగతాళిగా మాటలు దొర్లించింది.

కోర్టులో తానిచ్చిన సాక్ష్యం ఎంతో ఆత్మ సంతృప్తి నిచ్చింది డాక్టర్ రామ్మోహన్‌కు.

బాలస్వామి బ్రతికిన నాలుగు క్షణాలు ఒక్కసారికూడా నోటితో మాట్లాడలేదు డాక్టరుతో. విచారణ ముగిసింది మొదలు కనీసం రెండు మూడు సార్లయినా కలలో కనిపించి మాట్లాడాడు. డాక్టరును అభినం దించాడు. న్యాయానికి గుర్తింపు ఇచ్చి నందుకు పొగిడాడు, రామ్మోహన్ వంటి వాళ్ళు సంఘానికి ఎంతో అవసరమన్నాడు.

అన్నిటికంటే తన ఆత్మ విశ్వాసంమీద గట్టి నమ్మకముంది డాక్టర్‌కు. తప్పక ఈ కేసులో నిందితులు శిక్షింపబడతారు.

* * *

వారం రోజులు తిరక్కముందే డాక్టర్ క్లబ్‌లో కొన్ని సంభాషణలు విన్నాడు.

"సబ్బవరం కేసు కొట్టేశారటగా."

"సమితి ప్రెసిడెంటు గట్టి వాడయ్యా! కార్య సాధకుడు."

"అదేం కాదు.... సాక్ష్యం బలంగా లేదట."

"డాక్టరు సాక్ష్యం కూడా తోసేశారట"

"లాయరు విశ్వనాథం గటివాడులే.... ఈమధ్య ఆయన కేసులన్నీ సక్సెసే".

"అలాగేంకాదు.... జడ్జి కొంచెం అను కూలంగా పొయ్యాడు." ఎలాగైతేనేం సబ్బవరం బాలస్వామి హత్యకేసు కొట్టి వేశారు.

డాక్టర్ రామ్మోహన్‌కు మెదడులో సుడులు తిరిగాయి. తిరిగీ ఆనాటి మాటలు చెవుల్లో ప్రతిధ్వనించాయి.

"నిజాయితీకాదూ, నిష్టాకాదూ. బ్రతక డం చేతకానివాడు."

"లౌక్యంలేని మనిషి."

